మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, నవంబర్ 14, 2023 పేజీలు :



## మళ్లీ కాంగ్రెస్ రోజులు వస్తాయి

# జనం బతుకులు బాగుపడతాయి

**- మాయ మాటల కేసీఆర్ తెలంగాణకు చేసిందేమీ లేదు**
**- రైతులకు ఉచిత ఎరువులు విత్తనాలు అంటూ దగా చేసిన కేసీఆర్**
**- రాబోయే ఎన్నికల్లో నిలిచేది కాంగ్రెస్- గెలిచేది కాంగ్రెస్**
**- కాంగ్రెస్ ను గెలిపిద్దాం- అభివృద్ధిని ఆహ్వానిద్దాం : రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**నడికూడ, నవంబర్ 13, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గం నడికూడ మండలం చర్లపల్లి, నార్లపూర్, వరికోలు గ్రామాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయంగా కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచార యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. నడికూడ మండలం చర్లపల్లి నార్లపూర్ వరికోలులో చేసిన యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. కెసిఆర్ సర్కార్ చేతకానితనాన్ని గురించి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతుంటే జనం చప్పట్లు కొట్టి అభినందించారు. ఇన్నేళ్లకు ఓ దమ్మున్న నాయకుడు వచ్చాడని ఆనందించారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బిఆర్ఎస్ పాలన అవసరమా అంటూ ప్రజలను అడిగారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాననడం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కేసీఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. 2017 ఏప్రిల్ 14 న రైతులకు ఎరువులు పూర్తి ఉచితంగా ఇస్తామన్న కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. ఆ మాట నెరవేర్చకుండా మళ్లీ ఈసారి ఎన్నికల మేనిఫెస్టోలో మూడు బస్తాల యూరియా ఉచితంగా ఇస్తామని చెప్పడం కేసీఆర్ మాయమాటలకు నిదర్శనం అన్నారు. తిరిగి కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. రూ 500 కే గ్యాస్ సిలిండర్, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు, 18 ఏళ్లు నిండిన చదువుకునే యువతులకు ఎలక్ట్రిక్ స్కూటి, రైతుబంధు సాలుకు రూ.15 వేలకు పెంపు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతన్నలకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సబ్సిడిపై సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయన్నారు. నిజమైన అభివృద్ధి కావాలంటే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. పార్టీని గెలిపించి ప్రజలకు మేలు చేసే బాధ్యతను తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార యాత్రలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలి**
**-పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**జనగామ, నవంబర్ 13, మనం ప్రతినిధి :** మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసింది కేవలం బీఆర్ఎస్ సర్కారు మాత్రమేనని ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామలో ఏర్పాటు చేసిన ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో పల్లా పాల్గొని మైనారిటీలను కలిసి కారు గుర్తును గెలిపించాలని ఓట్లు అడిగారు. షాదీ ముబారక్ వంటి వినూత్న పథకాన్ని ముస్లిం సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముస్లిం మైనారిటీలకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టిందని గర్వంగా చెబుతున్నట్లు ఆయన అన్నారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిందని, తనను ఆదరించి జనగామ నియోజకవర్గ నుండి గెలిపించాలని ఆయన కోరారు. నియోజకవర్గ ఇంచార్జి ఖాజా ఆరిఫ్, అన్వర్ షరీఫ్, జహంగీర్ సభా అధ్యక్షులుగా పట్టణ మైనారిటీ అధ్యక్షులు సలీం తదితరులు సభా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా పల్లా ఆత్మీయంగా తనను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశాను. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ హోమ్ శాఖ మంత్రివర్యులు మహమూద్ అలీ తెలంగాణ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య, రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ తదితరులు మాట్లాడుతూ పల్లాను గెలిపించి తీరాలని ముస్లింలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్, తెలంగాణ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ చైర్మన్ యూసఫ్ జాహి జనగామ పట్టణానికి చెందిన మాజీద్, ఏజాజ్ అహ్మద్, కౌన్సిలర్ అన్వర్, జానీ, గులాం, సాజీద్, అక్తర్ అంజాద్, సుమెర్ తదితరులు పాల్గొన్నారు.

# భార్య భర్తల గొడవలో భర్త హత్య



**బచ్చన్నపేట, నవంబర్ 13, మనం న్యూస్ :** భార్య భర్తల తరుచు గొడవలతో విసుగు చెందిన భార్య తల్లితో కలిసి భర్తను హత్య చేసినట్లు సోమవారం పోలీసులు తెలిపారు. ఈ నెల 8వ తేదీన కొడవటూరు బచ్చన్నపేట రోడ్డు పక్కన గల కెనాల్ లో లభ్యమైన గుర్తు తెలియని శవంగా కేసు నమోదు చేసిన పోలీసులు కేసును చేదించి సోమవారం వివరాలు వెల్లడించారు. ఏసీపీ దేవేందర్ రెడ్డి, సిఐ సాయి రమణ, ఎస్సై సతీష్ ప్రెస్ మీట్ లో తెలిపిన వివరాల ప్రకారం మృతుడు యాదాద్రి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామం మైలారం ప్రకాష్ కాగా భార్య బాలమణితో గత సంవత్సరం నుండి గొడవలు జరుగుతున్నాయని తెలిపారానన్నారు. ఈ క్రమంలో భర్తతో విడిగా తన తల్లి పూలమ్మతో ఆలేరులో ఉంటుందని తెలిపారు. తన భర్త ఎప్పుడైనా నన్ను చంపుతాడని తన తల్లి పూలమ్మతో సన్నిహితంగా వుండే పాండుతో కలిసి ఈ అఘాయిత్యానికి వొడిగట్టినట్టు తెలిపారు. ఈ నెల 5న సిద్ధుల గుట్టకు పోదామని పాండు తీసుకొచ్చి కోటర్ సీసాలో నిద్ర మాత్రలు కలిపి అతనికి తాగించి తల్లి, బిడ్డలు కలిసి చున్నీతో మెడకు బిగించి చంపి కెనాల్ కాలువలో పడెసినట్టు తెలిపారు. మృతుడు అంగవైకల్యుడు. వీరికి ఇద్దరు కుమారులు, మృతుడి సోదరుడు జనగామ ఆసుపత్రిలోని మార్చురీలో గుర్తించడంతో పోలీసులు కేసు చేదించారు.

# మంత్రి ఎర్రబెల్లికి గట్టి దెబ్బ

**-దళితుల మధ్య చిచ్చు పెట్టిన ఎర్రబెల్లికి బుద్ధి చెప్పాలి**
**- ఎర్రబెల్లిని ఓడించి రాజకీయ సమాధి చేస్తా**
**- యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం**
**- దళితుల అంటే ఎర్రబెల్లికి చిన్న చూపు**
**- పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీకి యువజన నాయకుడు, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి పసులాది ప్రశాంత్ రాజీనామా**
**- నేడు ఝాన్సీరెడ్డి సమక్షంలో 20 కుటుంబాలతో కాంగ్రెస్‌లో చేరిన ప్రశాంత్**



**పాలకుర్తి, నవంబర్ 13, మనం న్యూస్ :** పాలకుర్తిలో పంచాయతీ మంత్రి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతూ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కార్యదర్శిగా తనదైన శైలిలో ప్రతిపక్షాలను ఎండగట్టి దయాకర్ రావుకు అత్యంత బలాన్ని చేకూర్చిన ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎర్రబెల్లికి గట్టి దెబ్బ తగులింది. జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 5 వ వార్డు సభ్యుడు పసులాది ప్రశాంత్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు, తన రాజీనామా లేఖను మండల కమిటీకి -మిగతా 2లో

## పదేండ్ల బిఆర్ఎస్ అహంకారం పోవాలి కాంగ్రెస్ రావాలి

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**హనుమకొండ, నవంబర్ 13, మనం న్యూస్ :** వరంగల్ వెస్ట్ నియోజకవర్గం అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరుపున 58 వ డివిజన్ ఇంచార్జి డాక్టర్ రామకృష్ణ ప్రచారం లో మాటాడుతూ కెసిఆర్ అహంకార పాలనా పోయి ప్రజాస్వామ్య కాంగ్రెస్ పాలన రావాలని అన్నారు. కెసిఆర్ ఓటమి భయంతో ఎలక్షన్ కమీషన్ మీద ఒత్తిడి పెంచుతున్నారు. తెలంగాణ సీఈఓ కాంగ్రెస్ సోషల్ మీడియా మీద ఆంక్షలు విధిస్తున్నారు అవి ఎంసిఎంసీ రూల్స్ ని దిక్కరించినట్టే. కెసిఆర్ ఇలా సీఈఓ తో ఒత్తిడి తేవటం ప్రజాస్వామ్యం కాదు. ఈసీ ని కాంగ్రెస్ పార్టీ ద్వారా వేడుకుంటున్నాము మీరు ఇచ్చిన ఆర్డర్ ను పునాపరిశీలించలని వేడుకుంటున్నాము. బిఆర్ఎస్ ఓడిపోతున్నాము అనే భయంతో కాంగ్రెస్ పార్టీ ని ఇబ్బంది పెట్టాలని చూస్తుంది. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టిన కూడా కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలుస్తుంది అని డాక్టర్ రామకృష్ణఅన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్ డివిజన్ అధ్యక్షులుసుధాకర్ జిల్లా నాయకులు మేరీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడుగా ముత్యాల రాజేందర్



**మల్హార్, నవంబర్ 13, మనం న్యూస్ :** మండలంలోని అన్సాన్ పల్లి గ్రామానికి చెందిన రాజేందర్ ను నూతన బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదన్న భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీక్ష్మీర్శిని రాకేష్ ఆదేశానుసారం నూతన అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలహార్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మంథని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు అయుబ్ ఖాన్, కొండంపెట సర్పంచ్ అడ్డురి కుమార స్వామి, మండల ఉపాధ్యక్షులు బాపు యాదవ్, వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి

**కరీంనగర్ నవంబర్ 13 మనం న్యూస్ :** కరీంనగర్ కమీషనరేట్ లో గల జమ్మికుంట, మానకొండూరు పోలీస్ స్టేషన్లను సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్థుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు.వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాల న్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే కేసులు నమోదు చేయాలన్నారు.

### క్రైస్ట్ టెంపుల్ విజయవాడలో

## షారోన్ షకినా గ్లోరీ కాలేబ్

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 13, మనం న్యూస్ : క్రైస్ట్ టెంపుల్ విజయవాడ లో షారోన్ షకినా గ్లోరీ కాలేబ్ పాల్గొని అద్భుతమైన వాక్యోపదేశం చేశారు.**



## నేడు ఉమెన్స్ రీట్రీట్

**-ముఖ్యాతిథిగా పాల్గొననున్న షారోన్ షకినా గ్లోరీ కాలేబ్**




**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 13, మనం న్యూస్ : చంద్రపూర్ డిస్ట్రిక్ట్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లవ్ ఇండియా చర్చ్, బైపాస్ రోడ్, చంద్రపూర్ లో ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.30 వరకు నేడు ఉమెన్స్ రీట్రీట్ జరుగనుంది. ఈ రీట్రీట్ కార్యక్రమానికి సిస్టర్ షారోన్ షకినా గ్లోరీ కాలేబ్, ఎస్కె జియాన్ జోసెఫ్, కింగ్డమ్ బిల్డర్స్ సెమినరీ, చెన్నై ముఖ్య అతిథితులుగా పాల్గొననున్నారు.**

## మంత్రి ఎర్రబెల్లికి గట్టి దెబ్బ

**మొదటి పేజీ తరువాయి.....** పంపించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలోని మండల నాయకుల వర్గ పోరులు ఒంటెద్దు పోకడలు ఏకపక్ష నిర్ణయాల వల్ల పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భజన పరులకే పెద్దపీట వేస్తున్నారన్నారు.

ఎర్రబెల్లి దొర పోకడలతో ........

వ్యవహరిస్తూ దళిత నాయకులను బానిసలుగా చేసి కించపరిచే విధానం నచ్చలేదన్నారు. ఈ నియోజకవర్గంలో ఏ ఒక్క దళిత నాయకున్ని దయాకర్ రావు ఎదగనివ్వలేదని మొన్నటికీ మొన్న దళిత బంధు ఆడియో రికార్డింగ్ విషయంలో వాళ్లలో వాళ్లే కొట్టుక సస్తారు అని తన దొరహంకారాన్ని ప్రదర్శించాడని వాఖ్యానించారు. నిరుద్యోగ యువకుడిగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశతో ఎదురు చూసానని టిఎస్‌పిఎస్ నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ పేపర్ లీకేజీలు చేసి నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటమాడుతూ యువతను బలి తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఒక్కటంటే ఒక్క ఇళ్ళు గత తొమ్మిది ఏళ్ల కాలంలో మంజూరు కాలేదని స్పష్టం చేశారు. అర్హులైన వారికీ వృద్యాప్య పెన్షన్స్ వితంతువుల పెన్షన్లు కూడా అందలేదని కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదన్నారు. గ్రామంలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని గ్రామాభివృద్ధిలో బిఆర్ఎస్ పార్టీ మంత్రి దయాకర్ రావు పూర్తిగా విఫలమయ్యారని అందుకే పార్టీకి రాజీనామ చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రెండు రెండు వర్గాలుగా విభజించి ఒక్కరికి తెలియకుండా ఒక్కరిపై అక్రమ కేసులు పెట్టించి వారిని విరోధులుగా చేసిన దయాకర్ రావు పాపం పండిందన్నారు. గ్రామంలో సిసి రోడ్లను పక్క గ్రామానికి చెందిన సర్పంచ్ కు ఇచ్చి కమీషన్లు దండుకున్న ఎర్రబెల్లి ఏ మ్మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతాడని ప్రశ్నించారు. గత 30 ఏండ్లుగా ప్రజా సేవకురాలిగా కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి నిస్వార్థంగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంచితనం, సేవగుణం ప్రజల అభివృద్ధి కోసం తన పట్టుదల నచ్చి ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపు కోసం గ్రామానికి చెందిన 20 కుటుంబాలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి ఝాన్సీరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పాలకుర్తి నియంత ఎర్రబెల్లిని ఓడించి రాజకీయ సమాధి చేస్తామని శపథం చేశారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధి పాత్రికేయులు

**-ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్**



**రఘునాథపల్లి, నవంబర్ 13, మనం న్యూస్ :** నిత్యం సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు తెలియజేయుటలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్నారని ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మేకల రవీందర్, ప్రధాన కార్యదర్శి బంధ రవీందర్, కోశాధికారి సుంకరి శ్రీనివాస్ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన రఘునాథపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయంను ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని కష్టనష్టాలకు ఓర్చుకొని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలతో పాటు క్రైమ్, ఆక్సిడెంట్ వార్తలు కవర్ చేసి దానిని ఒక వార్తగా మలిచి ప్రజలకు చేరవేసే సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక లాంటిదని అన్నారు. సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, సర్పంచ్ కొయ్యడ మల్లేష్ పాల్గొన్నారు.

# హస్తం గూటికి రామచంద్రపురం గ్రామ ఉపసర్పంచ్



**దేవరుప్పుల, నవంబర్ 13, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం రామచంద్రపురం గ్రామా ఉప సర్పంచ్ కేత్వల రేణుక కొండయ్య పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామని, రాబోయే ఎన్నికల దృశ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఒక సైనికుని లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, రామచంద్రపురం గ్రామ సీనియర్ నాయకులు మల్లయ్య పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్



**హనుమకొండ టౌన్, నవంబర్ 13, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 65 వ డివిజన్ చింతగట్టు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 30 మంది యువకులు బిఅర్ఎస్ పార్టీలోకి అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరారు. వీరందరికి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రాదారపు సమ్మయ్య, కుమారస్వామి, నద్దునూరి రజినీకాంత్, కొండా సోను, నద్దునూరి సంపత్, నద్దునూరి సంజయ్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దివ్యారాణి రాజు నాయక్, ఇంచార్జ్ కర్ణాకర్, నాయకులు సాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పదిమందిని సంతోష పెట్టడమే నిజమైన పండుగ- డాక్టర్ అనితా రెడ్డి



**హనుమకొండ, నవంబర్ 13, మనం న్యూస్ :** దివ్యాంగులు అనాథ పిల్లల మధ్య దీపావళి సంబరాలను డాక్టర్ అనితా రెడ్డి హనుమకొండ లోని స్పందన భదిరుల అనాథ పిల్లల ఆశ్రయం పిల్లలతో జరుపుకోవడం జరిగింది పండుగ సందర్భంగా పిల్లలకు దీపావళి టపాకాయలు, బాణాసంచా, స్వీట్లు అందజేయడం జరిగింది. పండుగ అంటే కేవలం మనం మాత్రమే సంతోషంగా ఉండటం కాదని ఇలాంటి పిల్లల మధ్య జరుపు కుంటే అది ఎంతో సంతృప్తి నందిస్తుందని అన్నారు. పిల్లలు కాకరపుల్లలు, బూచక్రాలు, చిచ్చు బుడ్లు వంటివి కాల్చుతూ ఆనందంగా కేరింతలు కొట్టారు. డాక్టర్ అనితా రెడ్డి అందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు : ఎమ్మెల్యే చల్లా



**హనుమకొండ నక్కలగుట్ట, నవంబర్ 13, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండలం హార్జ్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండ లోని వారి నివాసంలో గులాబీ కండువా కప్పుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం తొమ్మిదిన్న రేండ్లలో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి మోసపోయిన మరికొంత మంది నాయకులు గ్రామాలలో ఉన్నారని వారికి కూడా బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లోని ఆరు గ్యారెంటీ లకు వారెంటీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెసోళ్లను మాయ మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలిపారు. గ్రామాలల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను వారు పాలిస్తున్న రాష్ట్రాల లో ఏ పథకాలు అమలు చేస్తున్నారో నిలదీయాలన్నారు.

పార్టీలో చేరినవారు :

ఆంగోత్ అశోక్, ఆంగోత్ రాజు, ఆంగోత్ నవీన్, ఆంగోత్ రవి, ఆంగోత్ రాజశేఖర్, ఆంగోత్ జీవన్, ఆంగోత్ అక్షయ్ కుమార్, వంశీ, యాకుబ్, రాజు, మహేందర్, రాజేందర్, ప్రశాంత్, మనోజ్ కుమార్, సతీష్ కుమార్, రాజు, హరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ ఆంగోతు కవిత-మహబూబ్, అధ్యక్షులు వీరన్న, ఉప సర్పంచ్ నర్సింహా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జూలూరి లెనిన్ గౌడ్, యూత్ నాయకులు శిరీష శ్రీకాంత్, కోట ప్రమోద్, బోడ హరి పాల్గొన్నారు.

# బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం





**మల్హర్ అక్టోబర్ 13 .మనం .న్యూస్:** మండలంలోని అన్సాన్పల్లి నాచారంలో బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది బిసి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం అన్సాన్ పల్లి నాచారంలో గ్రామాలలో ప్రచారం చేసిన బీసీ సంఘం నాయకుల ఈ సందర్భంలో విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ అందుబాటులో ఉండే ఈ ప్రాంత అభివృద్ధి దాత ప్రజల ఆశాజ్యోతి బీసీ ముద్దుబిడ్డ పుట్ట మధుకర్ కి ప్రతి ఒక్కరు ఓటు వేయాలని మనం వెలుగులోకి రావాలంటే ఒకటే ఒక ఆయుధం ఓటు అనే ఆయుధం ఆ ఓటును కాంగ్రెస్ వాళ్లకు ఓటు వేసి వేలు అరిగిపోయింది కానీ మన బ్రతుకులను వెలుగులోకి తేలే మన బ్రతుకులను వెలుగులోకి తెచ్చే నాయకుడు ఎవరు అంటే అది పుట్ట మదన్న తప్ప మరెవరు కాదు ప్రతి ఒక్క విద్యార్థి గొప్పగా చదువుకోవాలని వేరే దేశాలకు పోయి గొప్పగా ఉండా లని మన పుట్ట మదన్న కోరుకుంటున్నాడు కాబట్టి మంథని నియోజక వర్గం బడుగు బలహీనమైన సబండ కులాల ప్రజలారా మనం వేసే ఓటు వెనక మన పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉన్నది మన మంథని నియోజకవర్గంలో అగ్ర నాయకులకు బ్రాహ్మణ రెడ్డి నాయకత్వానికి 65 సంవత్సరాలు మనం కాంగ్రెసుకు ఓటు వేసి అధికారమిచ్చినం ఇప్పటికైనా ఆలోచన చేయండి మన పిల్లల భవిష్యత్తును మనమే నాశనం చేసిన వాళ్ళము అవుతాము మన పిల్లలకు బంగారు భవిష్యత్తు కావాలన్నా మన అందరికీ నిత్యం అందుబాటులో ఉండే పుట్ట మదన్న కారు గుర్తుకు ఓటు వేసి మన ఓటు మన సీటు రాజ్యాధికారం రావాలంటే మన బీసీ ముద్దుబిడ్డ పుట్ట మధుకర్ కు ఓటేసి భారీ మెజార్టీతోగెలిపించుకుందాం మన పిల్లలకు బంగారు భవిష్యత్ బాట చూపించుదాం అది పుట్ట మదన్న తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు చల్ల కుమార్ సురేష్ గౌడ్ బాపు బ్రహ్మాచారి రవి చంద్ర చారి, కటకం శీను కేశవ్ శాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి పూలమాల వేసి

# నివాళులర్పించిన నాయిని



**హనుమకొండ టౌన్, నవంబర్ 13, మనం న్యూస్ :** హను మకొండ 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు హన్మకొండ డానీ, కరుణాకర్ తండ్రి హన్మ కొండ సూర్యప్రకాష్ మరణించగా వారి పార్థివదేహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## 49వ డివిజన్ రామకృష్ణ కాలనీలో

# ప్రచారం నిర్వహించిన నాయిని



**హనుమకొండ, నవంబర్ 13, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం హన్మకొండ 49 వ డివిజన్ రామకృష్ణ కాలనిలో, ప్రగతినగర్ ఫేస్-2, సాయి కాలని, ఎన్ఐటి రోడ్ లో గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాలనీ వాసులు హారతులతో స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, దొంతి తిరుపతి రెడ్డి, కట్ట రఘుపాల్ రెడ్డి, వంగాల తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, మధుకర్ రెడ్డి, సత్యం, సయ్యద్, సతీష్, సుజాత, స్రవంతి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి రేణుక ప్రదీప్ రావు



**వరంగల్ కాశీబుగ్గ, నవంబర్ 13, మనం న్యూస్ :** వరంగల్ 26వ డివిజన్ కాశిబుగ్గలోని లక్ష్మీపురం, రేణుక ఎల్లమ్మ టెంపుల్ నుండి ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి రేణుక ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రేణుక ప్రదీప్ రావు, డివిజన్ లోని ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కి తమ ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది ఏండ్లలో ఈ తూర్పు నియోజకవర్గంలో భూకబ్జాలు, అవినీతి, రౌడీ రాజ్యం పాలన కొనసాగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని, మళ్లీ వాళ్లకే ఓట్లు వేస్తే రౌడీ రాజ్యం పెట్రేగిపోతుందని కావున సుపరిపాలన, ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే, రామరాజ్యం కొరకు, బిసి ముఖ్యమంత్రి కొరకై సౌమ్యుడు, ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడు, తన జీవితంలో మచ్చలేని మనిషి మన ఎర్రబెల్లి ప్రదీప్ రావు కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా కేంద్రప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తమదని హామీ ఇచ్చారు.

## బిజెపికి మద్దతు తెలిపిన మార్వాడీలు



**వరంగల్ టౌన్, నవంబర్ 13, మనం న్యూస్ :** వరంగల్ లోని మార్వాడీ లు తమ పూర్తి మద్దతు భారతీయ జనతా పార్టీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కి తెలియజేస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని మార్వాడీ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. గత పాలకుల అసమర్ధత, అవినీతి, భూకబ్జాలు తప్ప అభివృద్ధి లేదని అన్నారు.కులమతాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలు తనకు మద్దతు ఇస్తున్నారని, మీ సహకారమే రేపటి విజయం అని అన్నారు. మీరంతా నాపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తానని అన్నారు.

## ఐత ప్రవీణ్ నామినేషన్‌కు ఆమోదం తెలిపిన కలెక్టర్



**వర్ధన్నపేట, నవంబర్ 13, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ బి.సి.వై.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ సమర్పించిన ఐత ప్రవీణ్ కుమార్ నామినేషన్ కు వర్దన్నపేట నియోజక వర్గ రిటర్నింగ్ అధికారిని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆమోదం తెలిపారు.

# దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**నర్మెట్ట, నవంబర్ 13, మనం న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 15 వ తేదీన జనగామ ప్రిస్టన్ గ్రౌండ్లో లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా మండలంలోని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సోమవారం మండల కేంద్రంలో పలు సంఘాల నాయకులు ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. నర్మెట్టలో రజక లు, పద్మశాలి, వడ్డెర, అమాలి సంఘం యూత్ సభ్యులు కాగా ఇప్పలగడ్డ గుంటూరు పల్లి మల్కాపేట గ్రామాలకు చెందిన ప్రజలు 1500 మంది కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. బంగారు తెలంగాణ అంటూ అప్పుల తెలంగాణ గా బిఆర్ఎస్ పార్టీ 2014 లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడ నెరవేర్చలేదన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. మూడెకరాల భూమి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉద్యోగ ఉపాధి కేజీ టు పీజీ దళితుని ముఖ్యమంత్రి ని చేస్తానని చేయలేదు. ఇచ్చిన హామీలు పేపర్ లీకు, పిల్లర్ వీక్ అన్న చందాగా తెలంగాణ రాష్ట్రం మారిందన్నారు. బిఆర్ఎస్ బిజెపి రెండు రెండే నన్నారు. గత పది సంవత్సరాల నుండి మద్యం పై ఉన్న దృష్టి అభివృద్ధిపై లేదన్నారు. ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనే నిర్మాణం చేపట్టినారన్నారు. 108, 102 కాంగ్రెస్ హయాంలోనే ఉన్నాయన్నారు. రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఒకేసారి కాంగ్రెస్ పార్టీ మాఫీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, బీసీ సెల్ మాజీ జెడ్పిటిసి గాదె మోహన్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి పరిదూల యాదయ్య, చెవుల పరిసరాములు, బండి అశోక్, అంజయ్య, రామకృష్ణ, ప్రజ్ఞాపురం ముద్దం గట్టయ్య, వంగాల గోవర్ధన్, ఇనుగాల రవీందర్ రెడ్డి, గొట్టె రాజశేఖర్, పాతూరి సుగుణమ్మ, దేవులపల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లేడి "సింగం యశస్విని" రెడ్డికి లైన్ క్లియర్




**పాలకుర్తి, నవంబర్ 13, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి కి తన అభ్యర్థిత్వంపై ఎన్నికల సంఘం క్లియరెన్స్ ఇచ్చింది. యశస్విని రెడ్డి స్థానికత పై తను సమర్పించిన డాక్యుమెంట్లపై బిఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేయగా ఎన్నికల సంఘం నామినేషన్ కు క్లియరెన్స్ ఇవ్వడంతో భయంతో ఎర్రబెల్లి వర్గం ఉరుకులు పరుగులు పెడుతొంది. ఎర్రబెల్లికి బిగ్ షాక్ ... పాలకుర్తి రిటర్నింగ్ అధికారి నామినేషన్ ఆమోదంతో దయాకర్ రావుకు గుండె దడ మొదలయ్యిందటున్నారు కాంగ్రెస్ వర్గీయులు. ఆర్వో నిర్ణయంతో ఎర్రబెల్లి వర్గం షాక్ తిన్నది. సుప్రీంకోర్టు గైడ్ లెన్స్ ప్రకారం అన్ని డాక్యుమెంట్లు సరిగ్గానే ఉన్నాయన్న రోహిత్ సింగ్ వెల్లడించారు.

# జనగామ గడ్డ కొమ్మూరి అడ్డా

**-ప్రాంత అభివృద్ధి కోసం ప్రాంతీయ వాసున్నీ గెలిపించుకుందాం**

**-కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోరుతూ గడప గడపకు ప్రచారం**



**జనగామ, నవంబర్ 13, మనం ప్రతినిధి :** జనగామ ప్రాంత అభివృద్ధి కోసం జనగామ నియోజకవర్గ వాసుడైన కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని గెలిపించుకొని జనగామ గడ్డ పోరాటాల అడ్డా అని నిరూపించుకునే సమయం ఆసన్నమైందని జనగామ మహిళా కాంగ్రెస్ నినదించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోరుతూ జిల్లా కేంద్రం 24 వ వార్డులోని శివాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. మహిళా కాంగ్రెస్ నాయకులతోపాటు జనగామ మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ గంగరబోయిన మల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాయ మల్లేశం వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ నోముల సోమయ్య, ఐల శ్రీనివాస్ చిన్న గౌడ్, గుండ్ల శ్రీనివాస్, గోసుల మహేష్, కౌడ శ్రీశైలం, మొలకల నరసింహులు, జిట్ట లక్ష్మణ్, నోముల ఉప్పలయ్య, ఐల రమేష్, నిల్గొండ కృష్ణ, గంగరమైన వెంకటేష్, మోట మల్లేష్, గంగారబోయిన రాజు, తాటిపాముల సంపత్, బత్తుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన మాజీ ఎంపిటిసి



**హసన్‌పర్తి, నవంబర్ 13, మనం న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బౌతు సతీష్ కుటుంబ సభ్యులను మాజీ ఎంపిటిసి గిన్నారపు సుగుణ సదానందం సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు బాసబోయిన సమ్మయ్య, నదునూరు బాబు, గోదల విజయ, ఉమా, శ్యాంసుందర్, రాజయ్య, రవి, కుమార్ స్వామి, రాజు, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### మిమ్మల్ని కళ్ళలో పెట్టుకుని చూసుకుంట

# అవకాశం ఇవ్వండి : కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట, నవంబర్ 13, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ %+జెవీజ% 3వ డివిజన్ కొత్తపేటలో గడప గడపకు వెళ్లి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మీముందుకు వస్తున్నానని కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరుతూ ఈ 10 ఏండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ నేర చరిత్ర తమకు తెలియంది కాదని,ఇక్కడ ఏమి అభివృద్ధి జరగలేదని, కానీ అభివృద్ధి చేసాం చేస్తున్నాం అని చెప్పుకు తిరగడం బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారం చేయడం వాళ్ల అహంకార ధోరణికి నిదర్శనమని అన్నారు, ప్రధాని నరేంద్రమోదీ గారు ఎన్నో కేంద్ర ప్రభుత్వం పథకాలను అందిస్తే అవన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు, ఎస్సి వర్గీకరణ కోసం కమిటీని సిఫార్సు చేసి వర్గీకరణకు మాట ఇచ్చిన నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లాంటి పాలన మన రాష్ట్రంలో మన నియోజకవర్గంలో రావాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరిన వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి,బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్. ఈ కార్యక్రమంలో అభ్యర్థి ఇంచార్జ్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు తిరుపతి డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**హసన్‌పర్తి, నవంబర్ 13, మనం న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రత్యేకమైన కమిటీ వేస్తున్నామని శనివారం హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పాల్గొని తెలపడంతో ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ లో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి , దళిత సోదరులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాట నిర్వహించారని పేర్కొన్నారు. మాదిగల నిర్వహించిన సభలో ప్రధానమంత్రి పాల్గొని ఒక చరిత్ర ఆత్మకమైన ప్రకటన ప్రకటన చేసి ఎస్సీ వర్గీకరణకు నిర్ణయం తీసుకోవడం యావత్ దళిత జాతి గర్వించదగ్గ విషయమని తెలిపారు. కృష్ణ మాదిగ ఆలోచన విధానాన్ని ఆయన వ్యక్తిత్వాన్ని దళితులని హక్కున చేర్చుకున్న గొప్ప వ్యక్తి మోడీ అని అభివర్ణించారు. ఇంతవరకు ఏ పార్టీ తలపెట్టని ఎస్సీల ఏబిసిడిల వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపి కుటిల రాజకీయాలకు స్వస్తి చెప్పి వారికి చెంప పెట్టని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారేపల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, నాయకులు తాళ్ల రమేష్, దాసరి రాజు, మట్టెడ సుమన్, దాట్ల సునీల్, ఉమ్మడి కరుణాకర్, ఉప్పుల సురేందర్, బోడ సారంగా పని, ఇమ్మడి బోస్, పెద్దమ్మ నాగరాజు, కొయ్యల రాజు, ఎస్టీ రమేష్, జన్నుకృష్ణ ,బొట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్లారెడ్డిపల్లి బిఆర్ఎస్ నాయకులు



**హసన్‌పర్తి, నవంబర్ 13, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి మాజీ ఎంపిటిసి గుండా ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండలం బీసీ సెల్ అధ్యక్షులు, కొత్తపల్లి గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ గౌడ రాజు, మల్లారెడ్డిపల్లి రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మేడిపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్, అన్న ఐలయ్య తదితరులను కేఆర్ నాగరాజు, స్వర్ణ వరదరాజేశ్వరరావు , ఎల్ డి ఎం కోఆర్డినేటర్ కుందూరు వెంకటరెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు కానీ చేయకుండా మాయమాటలు చెబుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారని అబద్దాలతో కాలం వెల్లదిస్తున్న ప్రభుత్వంపై కెసిఆర్ పాలనపై నిరాశ చెందిన నాయకులు కార్యకర్తలు విసిగిపోయి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ఎసిసి నాయకురాలు సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని ప్రత్యేక రాష్ట్రంలో ఒకే కుటుంబం, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాయకులు సంపదనంతా కొల్లగొట్టి కోర్టు సంపాదించారని ప్రజలకు మాత్రం మేలు జరిగింది ఏమీ లేదని తెలిపారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రభుత్వ ఏర్పడగానే అన్ని వర్గాలకు, ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు.

## బీజేపీ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

### -వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేష్ అద్వర్యంలో చేరికలు

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్



**వర్ధన్నపేట, నవంబర్ 13, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన బీజీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పిట్టల రాజు, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు పిట్టల స్వప్న, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ చీపూరి వెంకటస్వామి,వీరితో పాటు 100 మంది బీజేపీ పార్టీ నుండి, ఇతర పార్టీల నుండి బిఅర్ఎస్ పార్టీలోకి వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగిందీ. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కేసిఆర్ 2023 మానిఫెస్టో కి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేస్తున్న బిఅర్ఎస్ పార్టీ ని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మైనారిటి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా, సఫియ బేగం, కిషోర్, సురేష్, సంధ్య, శివ, సుజాత, యశోద, సారంగం పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి అప్పారావు, జెడ్పీటీసీ బిక్షపతి, పాక్స్ చైర్మన్ రాజేశ్ కన్నా, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, సర్పంచ్ సాంబయ్య,గ్రామ శాఖ అద్యక్షుడు ఏళ్లస్వామి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోకు కనకా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**బచ్చన్నపేట, నవంబర్ 13, మనం న్యూస్ :** ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి మోక కనకా రెడ్డి సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట గోపాల్ నగర్ కొడవటూరు గ్రామాలలో సిపిఎం పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ సిపిఎం అభ్యర్థి మోక కనకారెడ్డి సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అనేక నల్ల చట్టాలను తీసుకు వచ్చి ప్రజల మీద విపరీతమైన ధరలబారాలు మోపిందని అలాగే రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనేకమైన హామీలు ఇచ్చి అమలు చేయలేదని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని నిరుద్యోగులకు ఇంటికో ఉద్యోగం ఇస్తానని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని రైతులకు రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు చేయలేదని ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను కాంగ్రెస్ పార్టీ కూడా అదేవిధమైన మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఓడించి నిరంతరం ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా ముద్దుబిడ్డ సిపిఎం అభ్యర్థి మోకు కనకా రెడ్డి గారి సుత్తె కొడవలి నక్షత్రం గుర్తు మీద ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రావుల రవీందర్ రెడ్డి మిన్నలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్ అన్నెబోయిన రాజు ఇంజ ఎల్లయ్య పర్వతం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన టిడిపి నాయకులు

**-చల్లా ధర్మారెడ్డి గెలుపునకు కృషిచేస్తామని వెల్లడి..**

**-చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్న టీడీపీ క్యాడర్**



**హనుమకొండ నక్కలగుట్ట, నవంబర్ 13, మనం న్యూస్ :** తెలంగాణ ఆత్మగౌరవానికి అసలైన ప్రతీక బిఆర్ఎస్ అని తెలంగాణ ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజక వర్గానికి చెందిన టీడీపీ క్యాడర్ మొత్తం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని వారి నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్ పూర్తిగా ఖాళీ అయిందన్నారు. ఇటీవల టీడీపీ నుంచి పరకాలలో తిరిగిన వ్యక్తి టీడీపీ క్యాడర్ ను మోసం చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకుల మోచేతి నీళ్ళు తాగుతున్నారని మండి పడ్డారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి కార్య కర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. గెలుపు కోసం కాకుండా మెజార్టీ కోసం గ్రామా గ్రామానా పార్టీ ప్రవేశపెట్టే మ్యాని ఫెస్టోను వివరించాలన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలను తిప్పికొట్టా లన్నారు. ఇతర పార్టీ నాయకులు గ్రామా లల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాలను తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలో చేరినవారు: కందుకూరి నరేష్ (ఆత్మకూర్,కామారం), కొంగర ప్రభాకర్ (కామారం), గొనె మధుకర్ (పెద్దాపురం), సిద్దోజు రాజమౌళి (పెద్దాపురం), పెండ్లా రమణ (అక్కంపేట), నల్ల రవి(ఊరుగొండ), ఆంజనేయులు (పరకాల టౌన్), సుంకరి దిలీప్ (పరకాల టౌన్), చిదురాల రామన్న (పరకాల టౌన్), తాటి సాంబశివరావు (గీసుగొండ, అనంతారం), కేదాసి స్వామి (గీసుగొండ,బొడ్డుచింతలపల్లి), కృష్ణ పాల్ (పరకాల), సాంబరెడ్డి (ఏలుకుర్తి), సంపత్ రెడ్డి (గీసుగొండ,గంగదేవిపల్లి), పెంచాలా రాజు (పరకాల), మహారాజ్ బేగం (పరకాల టౌన్), నీలం పరశు రాములు (గొర్రెకుంట). ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమనిటీ క్లబ్ సాయిసేవా ట్రస్ట్‌లో ప్రత్యేక దీపావళి, బాలల దినోత్సవం





**-పాల్గొన్న కిట్స్‌డబ్ల్యూ పూర్వ విద్యార్థులు**

**-అభినందించిన ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి**

**వరంగల్ ప్రతినిధి, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ కళాశాల యొక్క స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్-హ్యూమనిటీ క్లబ్ సాయిసేవా ట్రస్ట్‌లో ప్రత్యేక దీపావళి మరియు బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పండుగ మరియు దాతృత్వ స్ఫూర్తి గల హృదయపూర్వక వేడుక జరిగింది. ఈ కార్యక్రమం అనాథాశ్రమంలో ఉన్న పిల్లల జీవితాల్లో ఆనందం మరియు ఉల్లాసాన్ని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది జీవితాంతం నిలిచిపోయే జ్ఞాపకాలను సృష్టించింది అని ప్రిన్సిపాల్ ప్రో. కె అశోక రెడ్డి సగర్వంగా తెలిపారుబాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, క్లబ్ వారి సృజనాత్మకత మరియు ప్రతిభను వెలికితీసేందుకు పిల్లలను ప్రోత్సహిస్తూ ఉత్తేజకరమైన గేమ్‌లు మరియు కార్యకలాపాల శ్రేణిని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సాయి సేవా ట్రస్ట్‌లోని చిన్నారులు ప్రతిభా పాటవాలు, నృత్యాలు, కథలు చెప్పడంలో తమ నైపుణ్యంతో అందరినీ అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌కు గట్టి మద్దతుదారుడైన ప్రిన్సిపల్ ప్రొఫెసర్.కె.అశోక రెడ్డి, హ్యూమానిటీ క్లబ్ ఇటువంటి హృదయపూర్వక వేడుకను నిర్వహించడంలో వారి కృషిని అభినందించారు. "మన విద్యార్థులు మన సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడమే కాకుండా తక్కువ అదృష్టవంతుల జీవితాలపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం హృదయపూర్వకంగా ఉంది. సాయి సేవా ట్రస్ట్‌లో దీపావళి మరియు బాలల దినోత్సవం కార్యక్రమం కరుణామయానికి నిదర్శనం. మా విద్యార్థుల స్ఫూర్తి" అని ప్రిన్సిపాల్ కే.అశోకారెడ్డి వ్యాఖ్యానించారుఈ సందర్భంగా అసోసియేట్ డీన్, ఎస్ఎ, ఎం. నర్సింహారావు మాట్లాడుతూ కేక్ కటింగ్ వేడుకతో పాటు, క్లబ్ ప్రతి చిన్నారికి అరటిపండ్లు మరియు చాక్లెట్లను పంపిణీ చేసింది, సంబరాలకు అదనపు తీపిని జోడించింది. ఈ సంజ్ఞ పిల్లలను రుచికరమైన విందులలో మునిగిపోవడమే కాకుండా వారి శ్రేయస్సు పట్ల శ్రద్ధ మరియు శ్రద్ధను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థులు, శ్రీ హేమంత్ పటేల్.ఎ మరియు హనమకొండ హరీష్ కేక్స్ యజమాని శ్రీ హరీష్ ఉదార సహకారంతో ఈ విశేషమైన చొరవ సాధ్యమైంది.. గౌరవనీయులైన స్పాన్సర్‌లు ఇద్దరూ దాతృత్వానికి లోతైన నిబద్ధతను ప్రదర్శించారు. ఈ ప్రోగ్రాం లో కిట్స్‌డబ్ల్యు విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్, ఎస్ఎ, ఎం. నర్సింహారావు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి అండ్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. డి. ప్రభాకరా చారి, ఫ్యాకల్టీ ఇంచార్జి డాక్టర్ జి.శ్రీనివాసరావు, హ్యూమానిటీ క్లబ్ ప్రధాన కార్యదర్శి యం ప్రణవ్ చంద్ర, యం డి జైద్, తేజ, ఎ రాహుల్ రెడ్డి, అక్షిత, విశ్వ తేజ, శృతి, కార్తిక, గోపి కృష్ణ, శ్రావ్య శ్రీ, ఈ రాహుల్ రెడ్డి, శ్రీ హర్షిత, భాను ప్రకాష్,బి. రాహుల్ మరియు 30 మందికి పైగా విద్యార్థి వాలంటీర్లు చురుకుగా పాల్గొని విజయ వంతంగా ముగించారు.



## దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలంలో ప్రచారంలో పాల్గొన్న భవానీ రెడ్డి



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 13, మనం న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రములో రామన్నపుడు, తిరుమలపల్లే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి మధుసూధన్ రెడ్డి (జిఎంఆర్) తో ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి జిల్లెలా చిన్న రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి గెలుపు కోసం.. బైక్ ర్యాలీ

**-జెండా ఊపి ప్రారంభించిన జెడ్పిటిసి గుడి వంశీ రెడ్డి**



**లింగాల ఘనపురం, నవంబర్ 13, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకు మద్దతుగా మండలంలోని వడ్డీచర్ల గ్రామంల్లో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో వంద బైక్ తో ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమానికి స్థానిక జెడ్పిటిసి, రాష్ట్ర యువ నాయకుడు గుడి వంశీధర్ రెడ్డి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడుసార్లు అధికారం బిఆర్ఎస్ పార్టీ దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడారి కృష్ణ, ఎంపీటీసీ గండి మంగమ్మ యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు దూసరి వెంకన్న, క్లస్టర్ ఇంచార్జ్ దూసరి సోమ నరసయ్య, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుగ్గిల శ్రీకాంత్, టిఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు గండిసుకేష్, సీనియర్ నాయకులు గుగ్గిల నరసయ్య, గండి దశరథ, గండి శ్రీను, రేగు శ్రీశైలం, రేగు శ్రీనివాస్, గండి శ్రీనివాస్, బైరు వీరయ్య, రేగు అంజయ్య, వంగ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సిబ్బందికి బట్టలు పంపిణీ చేసిన ఎంపీపీ




**లింగాల ఘనపురం, నవంబర్ 13, మనం న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా నేల్లుట్ల గ్రామ సిబ్బంది కి స్థానిక ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సిబ్బంది సేవలు ఎంతో గొప్పవి అని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి పంపిణీ చేయటం జరుగుతుంది అని అన్నారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ మా సేవలు గుర్తించి బట్టలు పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు

## నాగరాజు చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



**హనుమకొండ, నవంబర్ 13, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తెలిపారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు మీడియా సమావేశంలో రైతు బందు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు బండి రజిని కుమార్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు తాను ఇంకా పోలీసునే అనుకుంటున్నారు. తన సర్వీసులో పలువురిపై పెట్టిన అక్రమ కేసులు గుర్తుకువచ్చి రిటైరయ్యాక కూడా కేసులు పెడతానని కలవరిస్తున్నాడు. పెద్దోళ్ల పై ఆరోపణలు చేస్తే పెద్దోళ్లమవుతామనుకుంటున్నాడు. ఇతరులపై బురదజల్లి రాజకీయం చేయాలనుకుంటున్నాడు. కనీస రాజకీయ అవగాహన లేని వ్యక్తి నాగరాజు. అడ్డదారిలో వచ్చి టికెట్ తెచ్చుకున్నాడని సొంత పార్టీ వారే విమర్శిస్తుంటే దానిని పక్కదోవ పట్టించేందుకు మా ఎంఎల్ఏ పై లేని పోని ఆరోపణలు చేస్తున్నడు. నిజామాబాద్ లో నీవు, నీ కొడుకు చేయబట్టి ఎందరు ఆగమయ్యారో మరచిపోకు. 14 నెలల్ల నిజామాబాద్ లో నీవు చేసిన అక్రమాల పై అక్కడి పత్రికల్లో వచ్చిన బ్యానర్ వార్తలు మరచిపోయావా ?నీ పుత్రరత్నం ఆగడాలు, హొటల్లలో సెటిల్ మెంట్లు, 317 జీవోలో వచ్చిన వారికి పోస్టింగుల పేరిట చేసిన వసూళ్ల సంగతి అంతా తెలుసు. మా కవితక్క కాళ్లు మొక్కి సీపీ అయిన సంగతి అందరికి తెలుసు నాగరాజు. టీఎన్జీవోస్ మధ్య చిచ్చుపెట్టి ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేసిన సంగతి మరచిపోయావా ? డబ్బులిస్తే కానిస్టేబుల్ల ట్రాన్స్ ఫర్లు చేసిన చరిత్ర నీది. ఉదయం ట్రాన్స్ ఫర్ చేసి సాయంత్రం రద్దు చేసిన వ్యక్తివి నీవు. బిడ్డా ఇప్పటికైనా పద్ధతిగా మాట్లాడటం నేర్చుకో.నీవు చేసిన తప్పులకు నువ్వు జైలుకు పోవటం ఖాయం. నువ్వు రిటైర్ అయితే నిజామాబాద్ కు పట్టిన శని పోయిందని బాంబులు కాల్చి, స్వీట్లు పంచుకున్న సంగతి మరచిపోయినవా ? ఇక్కడ అక్కడ చెల్లని వాల్లను వెంటేసుకుని నేను పెద్ద లీడర్ నని జబ్బలు చరచుకోకు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి అబద్దాలు ప్రచారం చేసి రాజకీయం చేయాలని చూస్తున్న నీకు వర్థన్నపేట ప్రజలు బుద్ది చెప్పటానికి సిద్దంగా ఉన్నారు. నీ ప్రచారం నువ్వు చేసుకో, మా ప్రచారం మేము చేసుకుంటున్నాం, రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలని చూడటం సిగ్గుచేటు. నీ వెంట మీ పార్టీ లీడర్లు, క్యాడరే లేరు. ముందు నీ ఇల్లు చక్కపెట్టుకో. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, ఎంపిపి కేతాపాక సునీత, జక్కు రమేష్ గౌడ్, బండ రత్నాకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ దోపతి జయపాల్ రెడ్డి, ఎల్లావుల కుమార్ యాదవ్, మాదాసు బాబు, శేఖర్, సుభాష్ గౌడ్, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండి బజార్లో కొండా సురేఖ ఎన్నికల ప్రచారం



**వరంగల్, నవంబర్ 13, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనీ 25వ డివిజన్ మండి బజారు, నిజాం పుర ఎల్లమ్మ బజార్, చార్ బౌలి మొదలైన ప్రాంతాలలో మాజీ మంత్రి వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండా సురేఖ గడపగడపకు సురేఖమ్మ అనే కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సురేఖ ప్రతి ఇంటింటికి వెళ్లి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ మాట నిలబెట్టుకునేందుకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంను ఎమ్మెల్యే నరేందర్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా పేద బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని కొండా సురేఖ వివరించారు. తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి తప్ప ఎమ్మెల్యే నరేందర్ ఏమీ చేయలేదని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని సురేఖ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజల్లో అభివృద్ధి కనిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని డివిజన్ అధ్యక్షులు సాజిద్ తోపాటు, కాంటెస్ట్ కార్పోరేటర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కొండ అభిమానులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిని కలిసిన జిల్లా యువజన నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్



**రఘునాథపల్లి, నవంబర్ 13, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ని సోమవారం హన్మకొండలోని ఆయన స్వగృహంలో రఘునాథపల్లి బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండల యువజన నాయకులు పెద్ద సంఖ్యలో కడియం శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ బీఆరెఎస్ గెలుపు లో యువత కీలక భూమిక పోషించాలని కోరారు. ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.నేను తప్పు చేయను ఎవరికీ తలవంపులు తీసుకురాను' అని బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, యం.ఎల్.సి కడియం శ్రీహరి అన్నారు. బడుగు, బలహీణ వర్గాలను దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని తెలిపారు. ఆడబిడ్డల పెళ్లి కానుకగా కల్యాణలక్ష్మి, షాదీముబారఖ్ పథకాలతో రూ.లక్షా 116 చొప్పున అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీ అయితే కేసీఆర్ కిట్ అందించడంతో పాటు బాబు పుడితే రూ 12వేలు, పాప అయితే రూ.13 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు మడికంటి మధు, జిల్లా నాయకులు కొర్ర రాజేందర్ నాయక్, మండల యువజన నాయకులు మాలోతు హరి నాయక్, కొర్ర తిరుపతి నాయక్, నీల సారయ్య ,గద్ద రాజు, నీల భాస్కర్, చిర్ర శివ ప్రసాద్, చిర్ర ప్రసాద్, గణేష్, జక్కుల అఖిల్, గుండా అనిల్ కుమార్, కాదరి నరేశ్, గాజుల రాజు, ఇషిల్ల సంపత్,కొలిపాక వెంకన్న, ఏల శ్రీకాంత్, ఐలోని మురళీ, కుర్ర భాను ప్రసాద్, పయ్యావుల సాంబరాజు, మరపాక ప్రశాంత్, తూరుగొండ సన్నీ, గాజుల సాబరాజు, పొన్నగటి రాజు, కన్నారపు యాదగిరి, తుడి రాజు, ఆసరపు రాజు, తుడి నరేష్, బదులు అవినాష్, కడారి ప్రశాంత్, ఎన్నామల్ల అనిల్, గుల్ల ప్రశాంత్, గద్ద అనిల్,నిల నాగరాజు, ఉప్పరి పరుష రాములు, జెనిగెల వెంకటేష్, సొక్కల రాజు, మండల యువజన నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సభతో ప్రతిపక్ష నాయకులకు ముచ్చెమటలు పుట్టాలి

**-గడప గడపకు ప్రచారం చేయాలి**

**-ప్రతి ఆడపడుచుకు బొట్టు పెట్టాలి**

**-వారి దీవెనలు తీసుకోవాలి**

**-స్టేషన్ఘన్పూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 13, మనం న్యూస్ :** నవంబర్ 20వ తేదీన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఎన్నికల ప్రచార సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పాల్గొంటున్నాడని సభ అనంతరం ప్రతిపక్ష నాయకులకు చమటలు పుట్టాలని సభకు ప్రతి గడప గడప ప్రచారం చేయాలని ఆడపడుచుకు బొట్టు పెట్టాలని వారి దీవెనలు తీసుకోవాలని స్టేషన్ ఘనపూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని పద్మావతి గార్డెన్ల మండల పార్టీ అధ్యక్షుడు మాచర్లగణేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గణపవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేశాం కనుకనే ఓట్లు అడిగే హక్కు తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు ఉన్నదని అందులో స్టేషన్ ఘన్పూర్ లో భారత రాష్ట్ర సమితి అన్ని గ్రామాలలో సుపరిచితురని గత 30 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో పనిచేశామని ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకున్నామని అందుకోసమే ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నాకు టికెట్ ఇచ్చి ఆశీర్వదించి పంపించాడని ఇక ప్రజలు నన్ను దీవించి నాకు ఓట్లు వేసి అసెంబ్లీకి పంపాలని ఆయన అన్నారు. అందుకోసమే నాయకులు కార్యకర్తలు ప్రతి గడపగడప తిరిగి ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించాలని నవంబరు 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వచ్చే ప్రచార సభకు పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని వారు కోరారు ఈ సమావేశంలో భారత రాష్ట్ర సమితి నాయకులు నరేందర్ రెడ్డి వెంకన్న సుధీర్ రెడ్డి గణేష్ చేపూరి వినోద్ యాదగిరి గట్టయ్య సారంగపాణి లత.శంకర్ రాజు. తోట వెంకన్న నీల గట్టయ్య ఎండి యాకోబ్ పాషా. మాజీ సర్పంచ్ ప్రభాకర్. లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

## కొమ్మూరి గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**-వంచ వెంకట్ రెడ్డి**



**బచ్చన్నపేట, నవంబర్ 13, మనం న్యూస్ :** జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపే ధ్యేయంగ భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టి అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం బచ్చనపేట మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో సుమారు 150 మందికి జనగామ లోని తన పార్టి కార్యాలయంలో కండువా కప్పి పార్టి లోకి ఆహ్వానించారు కొమ్మూరి ప్రతాప రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, మండల కో ఆర్డినేటర్ నల్లగొని బాలకిషన్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామ శాఖ అద్యక్షులు బత్తిని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ హారి బాబు, ఉపాధ్యక్షుడు పడాల చిన్న నరసయ్య యూత్ అధ్యక్షుడు బోయిని కొండ స్వామి సీనియర్ నాయకులు నడిగోట్టు శ్రీకాంత్ గర్నపల్లి ఆంజనేయులు బోయిని విగ్నేష్ కుక్కల ఐలయ్య, కుక్కల రాజు, కుక్కల అనిల్, కుక్కల కనకయ్య,, కుక్కల యాదగిరి, కుక్కల సంపత్, కుక్కల కిషన్, చెక్కల సత్తయ్య, చెక్కల స్వామి, చెక్కల కొండయ్య, చెక్కల చిన్న కొండయ్య, నరేష్, చెక్కల మహేష్, మంజే మల్లేశం, బొల్లారం శ్రీను, బొల్లారం రాజేశ్వర్, బోయిని కృష్ణ, బొయిని మల్లేషం, బోయిని యాదగిరి , కుక్కల నర్సయ్య,కుక్కల కనకయ్య, బోయిని సంతోష్, మ్యాధరి మాల్లేశం, మ్యాదరి అశోక్, కొంతం చంద్రయ, కొంతం నర్సయ్య, కొంతం బిక్షపతి, కొంతం మల్లేశం చక్కల నరేష్ గౌడ్, కుక్కనోరు శ్రీకాంత్ మనపేట రాజు, నడిగొట్టు బిక్షపతి, నిమ్మల లింగం, సాబును నర్సయ్య, పడల మాల్లేషం తదితరులు పార్టీలో చేరారు.

# వలస వాధులను తరిమి కొడుదాం.. బీసీని ముఖ్యమంత్రిని చేద్దాం

**-బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి**



**భీమదేవరపల్లి, నవంబర్ 13, మనం న్యూస్ :** హుస్నాబాద్ నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బోమ్మ శ్రీరాం చక్రవర్తి భీమదేవరపల్లి మండలంలోని మల్లారం రసూల్ పల్లి కొత్తకొండ ధర్మారం ముస్తఫాపూర్ గొల్లపల్లి ముత్తా రం గ్రామాలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాడ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ కుటుంబ పాలన అవినీతి పాలన మద్యం ఏరులై పారుతున్న ఈ ప్రభుత్వంనీ తరిమి కొట్టాలని సూచించడం జరిగింది. ఒకరేమో హుజురాబాద్ నుంచి మరొకరేమో కరీంనగర్ నుంచి వలస వాదుల్లాగా వచ్చి ప్రజలను అయోమయం చేస్తూ ప్రజలకు థాయిలాలు ఇస్తూ ప్రజల రక్తం తాగడం కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తున్నారు భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి మేము అభివృద్ధి చేసి చూపెడదాం దళితులకు ఏబిసిడి వర్గీకరణ బీసీ ముఖ్యమంత్రి బిజెపితోనే సాధ్యం గ్రామాలల్లో 14 వ, 15 వ, 16 వ ఫైనాన్స్ ద్వారా గ్రామాలు అభివృద్ధి అవుతున్నాయి అంటే నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి కరోనా సమయంలో టీకాలు కేసీఆర్ కిట్టు అని అది కేంద్ర కిట్టు అని ప్రజలకు వివరించడం జరిగింది. కేంద్రం రాష్ట్రానికి గ్రామాలకు నిధులు ఇస్తా ఉంటే మేమే ఇచ్చినవని టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. రాబోయే రోజులలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందరూ సుఖసంతోషాలతో ఉంటారని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ దొంగల కొమురయ్య మాచర్ల కుమార్ గుండెల్లి శ్రీనివాస్ గోదాల సంపత్ శ్రీరామోజు శ్రీనివాస్ గండు సారయ్య దొంగల వేణు అంబీర్ కవిత బండారి కర్ణాకర్ పెద్ది శివ యాదగిరి, ఊరడి యూగేందర్, పిల్లి రవీందర్, జిల్లా సతీష్, అయిత సాయి, బొల్లంపల్లి శ్యామ్, నోముల బిక్షపతి, భైరవోనీ మహేష్. అనిల్. పొడపర్తి రమేష్. జనగాని కుమార్, రాజు, మహేష్. మెట్టు అశోక్ రావు, ఏనుగు అశోక్. నాగవెల్లి సంపత్, సోప్పరి నవీన్, బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది

# పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

**-పేదలు, దళితులను విడిచి పెట్టలేదు**
**-కమీషన్లు తిరిగి చెల్లించాకే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లోకి రావాలి..**
**-సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి బి.రవికుమార్**



**వెంకటాపురం నూగురు, నవంబర్ 13, మనం న్యూస్ :** పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా పార్టీ అని, ప్రశ్నించే గొంతును అసెంబ్లీ కి పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో జోన్ కన్వీనర్లు, శాఖ కార్యదర్శులు, ముఖ్యకార్య కర్తల సమావేశం వంకా రాములు అధ్యక్షత న జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) భద్రాచలం నియోజక వర్గ అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపుకు ప్రతి కార్య కర్త కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాల కమీషన్లు, లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బండారు రవికుమార్ మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు పేదలు, దళితులను విడిచి పెట్టలేదన్నారు. దళిత బంధు పేరుతో లక్షల రూపాయలు దండు కున్నారని విమర్శించారు. తీసుకున్న కమీషన్లు దళిత కుటుంబాలకు చెల్లించాకే మండలాల్లో పర్యటన చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బందులో కమీషన్లు ఇచ్చిన వారినే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపిక చేశారని అన్నారు. ఈ ఎంపికలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య తో భద్రాచలం నియోజక వర్గానికి ఒరిగింది ఎంలేదన్నారు. ప్రభుత్వ పథకాల చెక్కులు పంపిణీ తప్ప గ్రామాల్లో ఒక్క రోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. గతంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏజన్సీకి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఆఖరుకు ఏజన్సీ అభివృద్ధి నిధులు సైతం మైదాన ప్రాంతాలకు తరలించుకు వెళ్లారన్నారు. అప్పుడు ఎర్రజెండా ప్రజా ప్రతినిధులు ఉండటంతో పోరాడి ఆ నిధులను వెనక్కు తెచుకున్నామని గుర్తు చేశారు. భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ వల్ల ఏజన్సీకి ఒరిగింది ఏమిటని ప్రశ్నించారు. ఎంపీ గా, ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడి పోయిన తెల్లం వెంకట్రావు భద్రాచలం లో విశాల వంతమైన ఆసుపత్రి భవనాలు నిర్మించి వైద్యం చేసుకుంటున్నారని అన్నారు. పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా సైనికులు మాత్రమే అన్నారు. అందుకే ప్రశ్నించే గొంతులను అసెంబ్లీకి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణా రెడ్డి మాట్లాడారు. మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, గఫుర్, మండల నాయకులు కట్ల చారి, ఆదినారాయణ, కార్యకర్తలులు పాల్గొన్నారు.

# స్టేషన్ గన్పూర్‌కు నేడు రేవంత్ రెడ్డి రాక



**స్టేషన్ గన్పూర్, నవంబర్ 13, మనం న్యూస్ :** రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపును కోరుతూ స్టేషన్ ఘన్పూర్ కు వస్తున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ నాయకులు సభా స్థలాన్ని మరియు హెలీఫ్యాడ్ స్థలాన్ని పరిశీలన చేశారు ఈ సందర్భంగా కట్ట మనోజ్ రెడ్డి జగదీశ్ రెడ్డిమరియు మండల పార్టీ అధ్యక్షుడు సిరీస్ రెడ్డి, లింగాజి, దిలీప్ లో మాట్లాడుతూ నవంబరు 14వ తేదీన రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటున్నారని ఈరోజు ఎలిఫ్యాడ్, సభా స్థలాన్ని పరిశీలన చేస్తున్నామని నియోజకవర్గంలోని ప్రజలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని వాహనాల కోసం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించామని అదే విధంగా కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాటర్ మరియు టెంట్లు సౌకర్యం కల్పించామని ఉదయం 11 గంటలకు పెద్ద ఎత్తున ఇక్కడికి చేరుకుంటారని 12 గంటలకు రాష్ట్రా నాయకులు రేవంత్ రెడ్డి తో పాటు నియోజకవర్గ అభ్యర్థి ఇందిరా, జిల్లా, ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొం టారని వారు తెలిపారు. గ్రామా లలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజల సమీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు దానికి గాను ఆయా గ్రామాలలో కమిటీ అధ్యక్షులు నాయకులు ప్రజల్ని తరలించేందుకు కృషి చేయాలని సభను విజయవంతం చేయాలని నాయకుడు కోరారు. కార్యక్రమంలో శ్రీరాములు కొలిపాక సతీష్ గుర్రం యాదగిరి మహేందర్. చింత ఎల్లయ్య మల్లేశం, నాయకులు పాల్గొన్నారు

### ముస్లింల అభివృద్ధికోసం

# పెద్దపీట వేసిన కేసీఆర్

**-కాంగ్రెస్ పార్టీ ముస్లిం సమాజాన్ని విస్మరించింది**
**-ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుకోసమే వాడుకున్నది కాంగ్రెస్**



**జనగామ, నవంబర్ 13, మనం ప్రతినిధి :** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, కాంగ్రెస్ పార్టీ దేశంలో మరియు రాష్ట్రంలోని ముస్లింలను వారి ప్రయోజనాల కోసం కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంది, ఉద్దేశపూర్వకంగా ముస్లిం సమాజాన్ని విస్మరించింది. అదే తెలంగాణ ప్రభుత్వంలో ముస్లింలకు కేసీఆర్ పెద్దపీఠ వేశాడని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ అన్నారు. ఆదివారం జనగాంలోని ఉషోదియా ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ మైనార్టీ సమావేశంలో రాష్ట్ర హోంమంత్రి మహమ్మద్ మెహమూద్ అలీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వల్లే ముస్లింల పరిస్థితి దిగజారిందన్నారు, నాడు ముస్లింలు ఎక్కడ చూసినా కూలిపనులు చేయడం, పంక్చర్లు వేయడం, పండ్లు, కూరగాయలు అమ్ముకోవడం, ఇతర పనులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనం.అందుకు భిన్నంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సంక్షేమ, సంస్కరణల పథకాల ద్వారా ముస్లింల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు తీవ్రంగా కృషి చేశారని, అవి ఇప్పటికీ కొనసాగుతున్నాయన్నారు.జనగాం జిల్లాలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముహమ్మద్ ఖవాజా ఆరిఫుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల ర్యాలీలో రాష్ట్ర హోంమంత్రి ముహమ్మద్ మెహమూద్ అలీ మద్దతు తెలిపారు.అర్ధ శతాబ్దపు కాంగ్రెస్ అధికారంలో ముస్లింలు ఆర్థికంగా బలహీనపడి పేదరికంలో మగ్గిపోయారని, అందుకే ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రతిభావంతులైన కొత్త తరం ముస్లింలను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇతర రంగాల్లో తీర్చిదిద్దారని సీరియస్‌గా తీసుకున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది.గత రెండు దశాబ్దాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని మత ఘర్షణలు, ఉద్రిక్తతలు లేకుండా చేసి జాతీయ స్థాయిలో శాంతిభద్రతలను తెరపైకి తెచ్చామన్నారు.మహమ్మద్ మెహమూద్ అలీ ప్రసంగిస్తూ ముస్లింల విద్యాపరంగా వెనుకబాటుతనాన్ని తొలగించేందుకు కేసీఆర్ ప్రభుత్వం 204 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి లక్షలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యను అందించిందన్నారు. గత తొమ్మిదేళ్లలో మైనార్టీ సంక్షేమానికి రూ. వేల కోట్లు వెచ్చించారు. దేశం మొత్తం బడ్జెట్‌లో సగానికిపైగా తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కేటాయించారు అన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు సముచిత స్థానం



**రఘునాథపల్లి, నవంబర్ 13, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి పై ఉన్న అభిమా నంతో రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన గాయకుడు జీడికంటి శ్రీనివాస్ పాట రాసి పాడిన పాటను సోమవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేతుల మీదుగా పాటను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కవులు, కళాకారుల కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కవులకు కళాకారులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం జరిగింది. మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలుపు కోసం కృషి చేయాలనీ అన్నారు. అలాగే హనుమకొండ తన నివాసంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారుజోడు రాంబాబు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మార్కెట్ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్, మాజీ సర్పంచ్ పెద్దగొని ఉప్పలయ్య, వార్డు సభ్యులు పెద్దగొని రాజు, భూపాల్, నాయకులు పాల్గొన్నారు.